

సిద్ధేశ్వరానంద భారతి స్వామి చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజలు సంతోషంగా ఉండాలని

యాగాల నిర్వహణ అభినందనీయం : మంత్రి పొన్నం

కవాడిగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కుర్తాళం సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో యాగాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ప్రత్యంగిరా మహా యాగంలో భాగంగా గురువారం సరస్వతి బ్రహ్మదేవ కల్యాణ మహోత్సవం, సామూహిక లలితా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారికి సిద్ధేశ్వరానంద భారతి స్వామి జ్ఞాపికలు అందజేసి ఆశీర్వదించారు. రమ్యానంద భారతి స్వామినీ, పీఠం కో-ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



ప్రొఫెసర్ కోదండరాంను సన్మానిస్తున్న టీజేఎస్ నేతలు

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా తన వంతు కృషి చేస్తానని ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఆయనను తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను శాసనమండలి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. టీజేఎస్ నాయకులు సుధాకర్, జైపాల్‌రెడ్డి, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, పులిపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు : ఎస్‌ఐ



కార్యక్రమంలో ఎస్‌ఐ చందన, వరలక్ష్మి తదితరులు

కవాడిగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని సెంట్రల్ జోన్ మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ చందన అన్నారు. అప్సా స్వచ్ఛంద సంస్థ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రభుత్వ పాఠశాల సంయుక్తాధ్వర్యంలో గగన్‌మహల్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాలలో బాలికా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌ఐ మాట్లాడుతూ..ఆడపిల్లల పట్ల వివక్ష చూపొద్దన్నారు. భారత్‌స్కౌట్ అండ్స్ గైడ్స్ సెక్రటరీ డాక్టర్ వరలక్ష్మి, అప్సా సీనియర్ కో-ఆర్డినేటర్ బొట్టు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ప్రమోదిని, అప్సా ప్రతినిధి లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆడపిల్ల చదువు దేశానికి వెలుగు..ఆడపిల్లలను చదివిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

28న జాతీయ ప్రతిభా పోటీలకు సెలక్షన్స్

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా పోటీలకు సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని సంస్థ అధినేత ఇ.సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ తెలిపారు. గురువారం రాంనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28న సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. ఫైనల్‌కు ఎంపికైన వారికి న్యూఢిల్లీలో ఏప్రిల్ 30న పోటీలు జరుగుతాయని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ఇస్తామన్నారు. ఈనెల 27వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9652347207 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

యూనియన్ బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయీస్

యూనియన్ రీజనల్ సదస్సు 10న

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ సదస్సు ఫిబ్రవరి 10న నిర్వహిస్తున్నామని సికింద్రాబాద్ రీజనల్ కార్యదర్శి పి.సుధాకర్‌రెడ్డి, యూబీఏఈయూటీఎస్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.సత్యం, కోశాధికారి యాదగిరి, అసిస్టెంట్ సెక్రటరీ రాజశేఖర్ తెలిపారు. గురువారం బర్కత్‌పురలో యూనియన్ బ్యాంక్ కార్యాలయంలో రీజనల్ కాన్ఫరెన్స్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10వ తేదీ ఉదయం 10 గంటలకు కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో యూనియన్ బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయీస్ యూనియన్ కోఠి, సికింద్రాబాద్, సైఫాబాద్, పంజాగుట్ట రీజన్ల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



సదస్సులో ఆర్. కృష్ణయ్య తదితరులు

పర్యావరణాన్ని కాపాడుకుంటేనే

మనిషి మనుగడ సాధ్యం : ఆర్. కృష్ణయ్య

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనిషి మనుగడ సాధ్యం అని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పలపల్లి ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ అధ్యక్షన బషీర్‌బాగ్‌లో శ్రీజ్ఞానోదయ భారతి సంస్థ కార్యాలయంలో పర్యావరణ అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. బద్ర, అశోక్‌కుమార్, సునీతారాణి, రిజ్వాన్, భానోత్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి పీఎస్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు

చిక్కడపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు ట్రైనీ ఐపీఎస్‌లు రిషబ్ శుక్లా, ఉత్తమ్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. వారికి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య కేసులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కీలక కేసులను ఛేదించిన విధానంపై వారికి వివరించారు.

'ఝూన్సీపై దాడి చేసిన వారిని శిక్షించాలి'

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు కె. గీతామూర్తి డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న ఆమెను గురువారం పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ యూనివర్సిటీ భూములను కాపాడాలని శాంతియుతంగా పోరాటం చేస్తుంటే పోలీసులు దాడికి పాల్పడడం సిగ్గు చేటని అన్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డీఎంసీ డాక్టర్ తిప్పర్తి యాదయ్య

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ ముషీరాబాద్ సర్కిల్ డీఎంసీ డాక్టర్ తిప్పర్తి యాదయ్య సూచించారు. గురువారం విద్యానగర్‌లో స్వామి వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. ముషీరాబాద్ సర్కిల్ ప్రాజెక్ట్ అధికారి టి.సుధాకర్, స్వామి వివేకానంద కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత అబ్రహం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ చిన్నబాబు, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ కిషోర్‌కుమార్, అధ్యాపకులు వెంకట్, హరిప్రసాద్, డాక్టర్ నిర్మల, యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఓటు ప్రతిజ్ఞ చేయించారు.

అంబేద్కర్ కళాశాలలో..

బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ జితేందర్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం వంటిదన్నారు. ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, యువత కృషి చేయాలన్నారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు హక్కు

నల్లకుంట: ప్రజాస్వామ్యం ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిధి ఎడెల్లి అజయ్‌కుమార్ అన్నారు. గురువారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రద్యుమ్న, సువర్ణ, సుజాత బస్తీవాసులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కోరారు. బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎడెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

బర్కత్‌పుర: పద్దెనిమిదేళ్లు నిండిన వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు కోరారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం బీజేపీ నగర కార్యాలయం వద్ద అంబర్‌పేట నియోజకవర్గం 'నమో నవయువ ఓటర్ల సమ్మేళనం' నిర్వహించారు. యువమోర్చా నియోజకవర్గం కన్వీనర్ కె.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ.. ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, కోశాధికారి ఏ.సూర్యప్రకాష్ సింగ్, అధికార ప్రతినిధి ఎడెల్లి అజయ్‌కుమార్, యువమోర్చా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు, బీజేపీ నాయకులు

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని దళితుడైన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రచించినప్పటికీ దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛ లేదని దళిత్ క్రిస్టియన్ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ఆరోపించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మతం మారిన ఓసీ, బీసీ, ఎస్టీలకు రిజర్వేషన్లు యథావిధిగా అమలు చేస్తున్నారని, దళిత క్రైస్తవులకు మాత్రం రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని ఆరోపించారు. దళిత క్రైస్తవులను ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టులు, కో-ఆప్షన్ సభ్యులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై బీజేపీ, కాంగ్రెస్ నాన్చుడి ధోరణి అవలంబిస్తున్నాయన్నారు. ఈ రెండు పార్టీలను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. దళిత్ క్రిస్టియన్ దండోరా రాష్ట్ర కన్వీనర్ కాశీ సతీష్ మాదిగ, నాయకులు టి.రాజ్‌కుమార్, రఘుముద్రిపీటర్, మహిళా నేత వై.జ్యోత్స్నారాణి, నగర నేత జి.అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేపట్టాలి : బీఎల్‌ఎఫ్

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కులగణన చేపట్టాలని బీఎల్‌ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఓంకార్ భవన్ వరకు బీఎల్‌ఎఫ్ రాష్ట్ర 6వ ఆవిర్భావ దినోత్సవ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఓంకార్ భవన్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 93 శాతం ఉన్న బహుజనులకు అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలన్నారు. ఏపీ బీఎల్‌ఎఫ్ కన్వీనర్ సాదు మాల్యాద్రి, నాయకులు ఉపేందర్, దండి వెంకట్, కె.పర్వతాలు, వనం సుధాకర్, నూనె వెంకటస్వామి, సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.

'ఎరుకలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిన ఎరుకల కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల హక్కుల ఐక్య పోరాట సాధన సమితి అధ్యక్షుడు కోనేరు సాయికుమార్, ఉపాధ్యక్షుడు జి.ఎ.సాయిలు డిమాండ్ చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్టీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరణ చేస్తే అసలైన గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. ఎరుకల జాతి అభివృద్ధికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

'బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలి'

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని బీసీ జాతీయ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించకపోతే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గురువారం చాదర్‌ఘాట్ మోతీమార్కెట్‌లో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు పులిజాల కృష్ణ, సీహెచ్.ప్రదీప్‌గౌడ్, భూషణ్ భాస్కర్, డాక్టర్ ప్రశాంత్‌నిమ్‌కర్, నల్లెల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

కవాడిగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ముల సంపత్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. కమిటీల పేరుతో వర్గీకరణను కాలయాపన చేస్తే త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్.సంపత్, కొమ్ముల శ్రీనివాస్, బాలరాజు కుమార్, నాగరాజు, సైదులు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పవర్ బోరింగ్‌కు మరమ్మతులు చేయాలి'

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అచ్చయ్యనగర్‌లో పనిచేయని పవర్ బోరింగ్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కార్పొరేటర్ కె. రవిచారి డిమాండ్ చేశారు. పవర్ బోరింగ్‌కు మరమ్మతులు చేయాలని కోరుతూ జలమండలి చిలకలగూడ డీజీఎం మోహన్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు.

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

మోటారు వాహనాల చట్టం ప్రకారం వ్యతిరేకం

నల్లకుంట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మోటారు వాహనాల చట్టం ప్రకారం వ్యతిరేకం అని షేక్‌హ్యాండ్ తెలంగాణ ఆటోడ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆటోడ్రైవర్లకు అన్యాయం జరుగుతోందన్నారు. గురువారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 15న ఇందిరాపార్కు నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జేఏసీ నాయకులు లక్ష్మీనర్సయ్య, షేక్ అహ్మద్ మాము, మహ్మద్ దస్తగిరి, అజీముద్దీన్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్

ముషీరాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): హిప్నో కమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత్ లైన్స్ క్లబ్ సంయుక్తాధ్వర్యంలో గురువారం బోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ముందుకెళ్లాలన్నారు. క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు సందీప్, జ్యోతిరాజు, శోభ, స్వరూపరాణి పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

చిక్కడపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన బాలుడిని చిక్కడపల్లి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈనెల 23వ తేదీ రాత్రి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద తప్పిపోయిన 11 ఏళ్ల బాలుడిని పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య అతడిని వివరాలు అడగగా.. తన పేరు వేముల శివరాజ్, తండ్రి పేరు సాయిరాజ్, సారంగాపూర్ గ్రామమని చెప్పాడు. బాలుడి కుటుంబ సభ్యులు జవహర్‌నగర్‌లో ఉంటున్నారని తెలుసుకొని వారిని స్టేషన్‌కు పిలిపించి కుమారుడిని అప్పగించారు.

'పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి'

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నగర ప్రజల మేనిఫెస్టోను మానవ హక్కుల వేదిక జాతీయ సమన్వయకర్త జీవన్‌కుమార్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం విడుదల చేశారు. మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలన్నారు. ప్రొఫెసర్ అనంత్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మీరా సంఘ మిత్ర పాల్గొన్నారు.

'దవాఖానాలో మందులు అందుబాటులో ఉంచండి'

బర్కత్‌పుర, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్‌నగర్ బస్తీ దవాఖానాలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని కార్పొరేటర్ ఉమాదేవి ఆదేశించారు. గురువారం దవాఖానాను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు సుభాష్‌పటేల్, భీమ్‌రాజ్, రవియాదవ్, భరత్, శ్రీనివాస్, ఆర్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మువ్వన్నెల విద్యుత్ లైట్ల వెలుగులో కాచిగూడ రైల్వే స్టేషన్

ఈవీఎంలను రద్దు చేయాలి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ప్రజా సంఘాల నేతలు

రాంనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఈవీఎంలను రద్దు చేయాలని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని పలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో మాజీ సర్పంచ్, జెడ్‌పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్స్, కార్పొరేటర్ల యూనియన్, ప్రజా సంఘాల సంయుక్తాధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈవీఎం హటావో భారత రాజ్యాంగం బచావో పేరిట సదస్సు జరిగింది. సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఎఫ్.గోపీనాథ్, సలహాదారుడు బండకింది సింగరాయ్యగౌడ్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మంచాల వెంకటస్వామి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయినా ప్రజలకు కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం అందడం లేదని వాపోయారు. రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమకారుల సమితి చైర్మన్ ఎస్.యాదగిరి, నాయకులు ప్రఫుల్ రాంరెడ్డి, జగదీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని ప్రసంగం వింటున్న బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, కార్పొరేటర్లు తదితరులు

యువత చేతిలోనే దేశ భవిష్యత్

ముషీరాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు అన్నారు. గురువారం ముషీరాబాద్‌లో మహ్మదీయ హాల్‌లో నమో నవమత్ దాత సమ్మేళన సభను బీజేవైఎం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు కీలకమైందన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన నమో నవమత్ దాత స్కాన్‌ను వినియోగించుకొని 18 ఏళ్లు నిండిన వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించాలని పార్టీ నేతలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. బీజేవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్, కార్పొరేటర్లు సుప్రియా నవీన్‌గౌడ్, పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి



ధర్నాలో సోషలిస్టు పార్టీ తెలంగాణ అధ్యక్షురాలు ఆర్. సుభద్రారెడ్డి, ప్రజా సంఘాల నేతలు

కవాడిగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని సోషలిస్టు పార్టీ (ఇండియా) రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. సుభద్రారెడ్డి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో సోషలిస్టు పార్టీ, రామ్‌మనోహర్ లోహియా విచార్ మంచ్ సంయుక్తాధ్వర్యంలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్. నూరుల్ అమీన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. గోపాల్, రమేష్ నాయుడు. కోశాధికారి హనుమంతరావు, సెక్రటరీ ఖాలిద్, మహిళా అధ్యక్షురాలు సునీతా నాయుడు, పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

రేపటి నుంచి ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్

- హైటెక్స్‌లో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 31వ ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్- 2024 ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహిస్తున్నామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బీఏఐ) జాతీయ అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, మాజీ అధ్యక్షుడు బొల్లినేని శీనయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కె.దేవేందర్ రెడ్డి తెలిపారు. హైటెక్స్‌లోని న్యాక్ క్యాంపస్‌లో బీఏఐ, ఏబీసీ నిర్వాహకులు కన్వెన్షన్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. సదస్సును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని, గౌరవ అతిథులుగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. సదస్సులో నిర్మాణ రంగంలో అధునాతన టెక్నాలజీ వంటి పలు అంశాలపై సెమినార్లు, టెక్నికల్ సెషన్స్ ఉంటాయని తెలిపారు. ఎగ్జిబిషన్, వర్క్‌షాప్స్, అధునాతన నిర్మాణ పరికరాలను, నిర్మాణ మెటీరియల్ వంటి విషయాలపై చర్చలుంటాయని వివరించారు. సదస్సు కార్యదర్శి సచ్చిదానందరెడ్డి, బీఏఐ మెంబర్స్ కమిటీ చైర్మన్ డీవీఎన్ రెడ్డి, హైదరాబాద్ సెంటర్ చైర్మన్ భూపేందర్ సింగ్, కన్వెన్షన్ వైస్ చైర్మన్ బల్మూరి సుగుణాకర్ రావు, కన్వెన్షన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ సంకినేని కృష్ణారావు, కోశాధికారి నరేందర్ రెడ్డి, కన్వెన్షన్ జాయింట్ సెక్రటరీ వి.సుధాకర్‌తోపాటు మెమొంటోస్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఫుడ్ కమిటీ సభ్యుడు వి.భాస్కర్ రెడ్డి, రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యుడు జి.సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లో ఫుట్‌పాత్ పనులను కార్పొరేటర్ ఎ. పావని వినయ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. రాశి సర్కిల్ నుంచి హనుమాన్ టెంపుల్, అశోక్‌నగర్, విష్ణు రెసిడెన్సీ ప్రాంతాల్లో ఫుట్‌పాత్ పనులు జరుగుతున్నాయన్నారు. జీహెచ్‌ఎంసీ ఏఈ అబ్దుల్ సలామ్, బీజేపీ నేతలు వినయ్‌కుమార్, ప్రశాంత్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.